# కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కోగంటిబాబు

### భారీ ఎత్తున బాబుకు అభినందనలు



**కంచికచర్ల, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** రెండవసారి ఇచ్చిన నామినేటెడ్ లిస్టులో కంచికచర్ల మార్కెట్ యాడ్ చైర్మన్‌గా కోగంటి బాబు పేరు నియామకమైంది. కంచికచర్ల మండలం లోని తెలుగుదేశం పార్టీ అధికారం ఉన్న లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీ గుర్తించి పదవులు రావడం కార్యకర్తలలో నాయకులలో ఎంతో ఆనందంగా ఉంది. ప్రతిపక్షంలో ఎన్నో కేసులను కోగంటి బాబు ఎదుర్కొన్నారు. కంచిచర్ల మండలం మాత్రమే కాకుండా నియోజకవర్గంలో తనదైన శైలితో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం కోసం ఎనలేని కృషి చేశారు. ఈ సందర్భంగా పలువురు కోగంటి బాబుకి అభినందనలు తెలిపారు.


18వ వసంతంలోకి... నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 8





# అంతా... నా ఇష్టం..!

- డ్వాక్రా గ్రూపును ఉన్నపలంగా తొలగించిన సప్తగిరి బ్యాంకు మేనేజర్ శేషబ్రహ్మ
- పొదుపు చేసుకున్న డబ్బులను ఎవరికీ తెలియకుండా లోన్‌కి జమ చేసిన వైనం..
- గ్రూపు సభ్యులు ఇదేంటని ప్రశ్నిస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం...
- అయ్యిందేదో అయ్యింది.. పరిష్కారం గురించి ఆలోచించుకోవాలని మేనేజర్ ఉచిత సలహా..
- వైసీపీ నాయకుల సిఫార్సులు చేసిన వారే డ్వాక్రాల్లో ఆర్పీలుగా చలామణీ..
- యనమలకుదురులో మూడు నెలల తర్వాత వెలుగు చూసిన సంఘటన
- ఆర్పీ, గ్రూపు లీడర్, మేనేజర్ కలిసి డబ్బులు కాజేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ద్రాక్షాయణి గ్రూపు సభ్యులు

వివరాలు 2లో

# క్యాడరే నా బలం



- ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి మూలస్థంభం మీరే....
- నేను మీకు శతధా సహస్ర రుణపడి ఉంటాను..
- ఏపీ ప్రభుత్వ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2లో..

# వృక్షో రక్షతి రక్షితః



- మొక్కల పెంపకం కంటే మించిన గొప్ప పనేదిలేదు
- జిల్లాలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి సంసిద్ధం కావాలి
- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

2

## రెవెన్యూ సేవల దరఖాస్తులపై

# ప్రత్యేక దృష్టిపెట్టాం

- సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నాం
- క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం
- రీసర్వే కార్యకలాపాలను లక్ష్యాల మేరకు వేగవంత చేస్తున్నాం

2

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



(మొదటిపేజీ తరువాయి)



# వృక్షో రక్షతి రక్షితః

**మొక్కల పెంపకం కంటే మించిన గొప్ప పనేదిలేదు**

**జిల్లాలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి సంసిద్ధం కావాలి**

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో మొక్కల నాటే కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అంటూ మొక్కల పెంపకం కంటే మించిన గొప్ప పనేదిలేదని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికి ముందుగానే రహదారి మార్గాలు, విద్యాసంస్థలు, కాలువలు, చెరువుల గట్ల పైన మొక్కలను విరివిగా నాటి పచ్చదనం పెంపొందించుటకు చిత్తశుద్ధితో సజావుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మేజర్ గ్రామపంచాయతీలలో రహదారులను గుర్తించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. చాలా గ్రామపంచాయతీలో తాగునీటి చెరువులు ఉన్నాయని వాటి బంటు చివర్లో మొక్కలను నాటాలన్నారు. రానున్న రోజుల్లో బంటుపైన నడక మార్గం గా మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించే బాధ్యతను గ్రామపంచాయతీలో ఒకరికి అప్పజెప్పాలని వారికి 3 సంవత్సరాల కాలం పాటు ఉపాధి హామీ పథకం వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో కనీసం 25 సెంట్లకుపైగా ఉన్న స్థలాన్ని గుర్తించాలని అక్కడ పల్లె వనాల అభివృద్ధికి చొరవ చూపాలన్నారు. జిల్లాలో గుర్తించిన 196 పాఠశాలల్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలకు ప్రహరీలు తప్పనిసరిగా ఉండాలని అప్పుడే అవి బతుకుతాయన్నారు. వాటి సంరక్షణ బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలన్నారు. కావలసిన మొక్కల జాబితా సంబంధిత అధికారులు డ్వామా పిడికి అందజేసిన పక్షంలో వారు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎంపిక చేసిన 100 పాఠశాలల్లో జడ్ బి ఎన్ ఎఫ్, కిచెన్ గార్డెన్ల పెంపక కార్యక్రమం బాగా నడుస్తోందని విద్యార్థులందరికీ ప్రకృతి వ్యవసాయంపై సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను ప్రహరీలు ఉన్న నాలుగు కళాశాలల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల ప్రాంగణాలతోపాటు వాటికి ఆనుకుని ఉన్న స్థలాల్లో కూడా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కృష్ణా విశ్వవిద్యాలయంలో కూడా మొక్కలను విరివిగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కావలసిన మొక్కల జాబితాను డ్వామా పీడీకి పంపించి తెప్పించుకోవాలన్నారు. కేంద్రీయ విద్యాలయంలో కూడా మొక్కలు పెంచేందుకు అటవీ శాఖ నర్సరీ నుండి మొక్కలు సరఫరా చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, ఎన్డీఆర్ఎఫ్ సముదాయంలో కూడా మొక్కలను పెంచాలని సూచించారు. ప్రతి చోట నీటికి ఇబ్బంది లేకుండా అవసరమైతే బోరు ఏర్పాట్లు చేయాలన్నారు. మరలా వచ్చే సమావేశాన్ని మే 5వ తేదీన నిర్వహిస్తామని ఆలోగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మొక్కల పెంపకానికి పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీఈవో పీవీజే రామారావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, డిఎఫ్ఓ సునీత తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం..!



**డ్వాక్రా గ్రూపును ఉన్నపలంగా తొలగించిన సప్తగిరి బ్యాంకు మేనేజర్ శేషబ్రహ్మ**

**పొదుపు చేసుకున్న డబ్బులను ఎవరికీ తెలియకుండా లోన్‌కి జమ చేసిన వైనం..**

**గ్రూపు సభ్యులు ఇదేంటని ప్రశ్నిస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం...**

**అయ్యిందేదో అయ్యింది.. పరిష్కారం గురించి ఆలోచించుకోవాలని మేనేజర్ ఉచిత సలహా..**

**వైసీపీ నాయకుల సిఫార్సులు చేసిన వారే డ్వాక్రాల్లో ఆర్పీలుగా చలామనీ..**

**యనమలకుదురులో మూడు నెలల తర్వాత వెలుగు చూసిన సంఘటన..**

**ఆర్పీ శివ నాగమణి, గ్రూపు లీడర్ షబానా, మేనేజర్ కలిసి డబ్బులు కాజేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ద్రాక్షాయణి గ్రూపు సభ్యులు**

**పెనమలూరు, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** నిరుపేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. కానీ వాటి అమలులో అడుగడుగునా ఉద్యోగులు అవినీతికి పాల్పతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తాజాగా పెనమలూరు నియోజవర్గం యనమలకుదురు పరిధిలో ద్రాక్షాయణి అనే గ్రూపును యనమలకుదురు శివాలయం దగ్గరలో ఉన్న సప్తగిరి బ్యాంకు మేనేజర్ ఉన్నపలంగా తొలగించేశారు. గ్రూపు సభ్యులు సవ్యంగా తీసుకున్న లోన్, పొదుపు సొమ్ము నెలవారీ కడుతున్నప్పటికీ అకారణంగా సభ్యులకు సమాచారం లేకుండా గ్రూపును యమలకుదురు శివాలయం సమీపంలోని సప్తగిరి బ్యాంకు మేనేజర్ శేషబ్రహ్మ రద్దు చేశారు. దీంతోపాటు అప్పటి వరకు పొదపు చేసుకున్న సభ్యుల డబ్బులను తీసుకున్న అప్పుకు జమ చేసుకున్నారు. ఇదంతా జరిగి మూడు నెలలు అవుతున్నా బయటకు రాకుండా జాగ్రత్త తీసుకున్నారు. గత వారంలో పొదుపు డబ్బులు కట్టేందుకు బ్యాంకుకు వెళ్లిన గ్రూపు సభ్యులకు ఈ విషయం తెలుసుకుని షాక్ తిన్నారు. వెంటనే మేనేజర్, గ్రూపు లీడర్ షబానా, ఆర్పీ శివ నాగమణిపై బుధవారం పెనమలూరు పోలీస్ స్టేషన్లో గ్రూపు మిగిలిన సభ్యులు, మండల మెప్మా సీం వెళ్లి ఫిర్యాదు చేశారు.

**అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడంతోనే..**

వైసీపీ నేతల సిఫార్సులతో నియమించిన ఆర్పీలే ఇప్పటికీ యనమలకుదురు పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్నారు. సంఘాల్లోని సభ్యులు అడిగినంత కమీషన్ ఇవ్వలేదని ఆర్పీలు అనేక గ్రూపులను బ్యాంకు మేనేజర్లతో కలిసి రద్దు చేస్తున్నారు. తాజాగా ద్రాక్షాయణి గ్రూపు సభ్యులు తీసుకున్న రుణానికి కిస్తీలు సక్రమంగా కడుతున్నప్పటికీ ఈ గ్రూపునకు ఆర్పీగా ఉన్న నాగమణి, మేనేజర్, మొదటి లీడర్ కలిసి ఉన్నపలంగా గ్రూపును రద్దు చేశారు. అదేమని గ్రూపు సభ్యులు ప్రశ్నిస్తే.. మొదటి లీడర్ పరారీలో ఉన్నారు. ఇక ఆమెకు సహకరించిన ఆర్పీని సభ్యులు అడిగితే.. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయి.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అన్నట్లు ప్రవర్తిస్తుందని, గతంలో తమను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఇవ్వలేదన్న కారణంతోనే నాగమణి గ్రూపు రద్దు చేసిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సభ్యులు పేర్కొన్నారు. గ్రూపు రద్దు చేసిన మొదటి లీడర్ తమ వద్ద రుణం కిస్తీ చెల్లించాలని చెప్పి డబ్బులు కట్టించుకుని పరారీలో ఉన్నట్లు సభ్యులు ఫిర్యాదు చేశారు. తాము మేనేజర్ వల్ల డబ్బులు నష్టపోయామని.. దాదాపు రూ. 1.6 లక్షల వరకు పొదుపు సొమ్ము తమ దగ్గర కాజేశారని మహిళలు పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**గ్రూపు రద్దు చేయడంలో మేనేజర్ కుట్ర..**

ద్రాక్షాయణి గ్రూపు రద్దు చేయడంలో సప్తగిరి బ్యాంకు మేనేజర్ పాత్ర ఉందని సదరు గ్రూపు మహిళలు ఆరోపిస్తున్నారు. కనీసం మెప్మావారికి తెలియకుండా, గ్రూపు సభ్యులు ఎవరూ లేకుండానే అనుమతి లేకుండా పొదుపు డబ్బులను తీసుకున్న రుణానికి జమ వేసి గ్రూపు రద్దు చేశారని ఆరోపించారు. అదికూడా తీసుకున్న రుణం డబ్బు.. పొదుపు డబ్బు సమానమైన తర్వాతనే మేనేజర్, గ్రూపు మొదటి లీడర్‌తో కలిసి కుట్రపూరితంగా పొదుపు డబ్బులు మొత్తం జమ చేశారని సభ్యులు ఆరోపించారు. ఆ తర్వాత బ్యాంకు పుస్తకాలు, చెల్లించిన డబ్బులు తిరిగి సభ్యులకు ఇవ్వకుండా మొదటి లీడర్ షబానా పరారీలో ఉన్నారని చెబుతున్నారు. ఫోన్ చేస్తే సమాధానం లేదని, కనీసం గ్రూపును నిర్వహిస్తున్న ఆర్పీ నాగమణిని ఈ విషయం గురించి అడిగితే స్పందన లేదని వాపోతున్నారు. పోలీసులే న్యాయం చేయాలని, సదురు బ్యాంకు మేనేజర్, ఆర్పీ నాగమణి, షబాణాపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులతోపాటు జిల్లా పీడీ దృష్టిలో కూడా జరిగిన విషయం గ్రూపు సభ్యులు తెలియజేసినట్లు చెబుతున్నారు.

# క్యాడరే నా బలం...

**ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండటానికి మూలస్థంభం మీరే....**

**నేను మీకు శతధా సహస్ర రుణపడి ఉంటాను..**

**ఏపీ ప్రభుత్వ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్‌లో బుధవారం నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రమణయ్య బోస్ తో కలిసి సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ నెల 5వ తారీఖు రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు. బాబు దగ్గర అందరి పని తీరు నివేదికలు ఉన్నాయి. కష్టం చేసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా పార్టీలో గుర్తింపు ఉంటుంది కష్టానికి కొలమానాలు లేవు, ప్రతి ఒక్కరి కష్టం ఈనాడు ఈ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సభలో మనకి ప్రధానమైన ఐదు సమస్యలు ఏదైతే అవసరమో అవి విన్నవించుకొన్నాము వేదాద్రి స్కీము, ఏటూర్ మొగులూరు కాజ్వే, ఏనుగు గడ్డ వాగు, లక్ష్మయ్య వాగు గురించి ప్రధాన సమస్యలుగా బాబు దృష్టికి తీసుకెళ్తే అక్కడిక్కడే వాటిని డిక్లేర్ కూడా చేయటం జరిగింది. నందిగామ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ చాలా బాగుంటుందని బాబు గారే మూడుసార్లు అన్నారు. మీరు ఉండబట్టే నందిగామంతా కూడా అన్నిచోట్ల ఏ కార్యక్రమం తలపెట్టిన కూడా దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్నామంటే అది మీ అందరి కృషి మనస్ఫూర్తిగా అందరికి కూడా ధన్యవాదాలు. ఐదు సంవత్సరాలు ఎవరైతే కష్టపడ్డారో వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి గ్రామం కూడా తిరగండి సమావేశాలు నిర్వహించాకే గ్రామ పార్టీ రాయండి ఎవరెవరు ఏ కమిటీకి వేస్తున్నారో ఆ యొక్క వ్యక్తి పూర్తిగా బాధ్యతలను కలిగి ఉండేలాగా చూసి నియమించాలి. కాబట్టి రానున్న కాలంలో కమిటీలు అన్ని కూడా పూర్తి చేయాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంది మన పని మనం చేసుకుంటే ఏదో ఒక రోజు పార్టీ తప్పకుండా గుర్తింపునిస్తుంది కాబట్టి మనకు అవసరమైన రోజు పార్టీ తప్పకుండా మనకు సహాయపడుతుంది. కాబట్టి మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని అదే విధంగా మనకు ఇచ్చిన బాధ్యత చక్కగా నెరవేర్చాలని తెలియజేసారు.

# రెవెన్యూ సేవల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టాం

**సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నాం**

**క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం**

**రీసర్వే కార్యకలాపాలను లక్ష్యాలమేరకు వేగవంత చేస్తున్నాం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, వివిధ అంశాలపై స్పష్టమైన అవగాహనతో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. క్రమబద్ధీకరణ పథకానికి సంబంధించిన జీవో నెం.30 కింద అందిన దరఖాస్తులు, ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం, ఇటీవలి కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల అమలు కార్యాచరణ, భూ బదలాయింపులు, 22(ఏ) జాబితాలోని ప్రైవేటు భూములు, అసైన్‌మెంట్, ఆర్‌వోఆర్-వెబ్‌ల్యాండ్ సమస్యలు, రీసర్వే తదితర అంశాలపై సీసీఎల్‌ఏ జయలక్ష్మి మార్గనిర్దేశనం చేశారు. స్పష్టమైన ప్రణాళికతో రెవెన్యూ అంశాలపై దృష్టిసారించాలని ఆదేశించారు. వీసీలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే మార్గదర్శకాలు, సీసీఎల్‌ఏ వారి సూచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఆయా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రీసర్వేకు సంబంధించి పైలట్ కింద 16 గ్రామాల్లో 77 ప్రత్యేక బృందాలు, 16 రోవర్ల సహకారంతో రీసర్వే జరిగిందని.. గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయినందున, తర్వాతి కార్యకలాపాల పూర్తికి కృషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా రెండో దశలో 8 గ్రామాల పరిధిలోని 68 బ్లాకుల్లో 68 బృందాలు, 35 రోవర్లతో చేపట్టిన రీసర్వే కార్యకలాపాలను కూడా వేగవంతం చేస్తున్నామని, లక్ష్యాల మేరకు ప్రగతి చూపేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.



# పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో కీలకం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో కీలకమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరులోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో విద్యార్థులకు సెలవు దినాలు ఇవ్వడంతో స్కూల్ నిర్వాహకుల ఆహ్వానం వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో కాసేపు సరదగా గడిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ సెలవు దినాలను ఇంటి వద్ద జ్ఞానం పెంచుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు క్రీడలపై కూడా దృష్టిపెట్టే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పిల్లలను సెల్ ఫోన్లలోని చెడుకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లలకు మంచి ప్రేరణ ఇచ్చే కథలను చెప్పాలన్నారు. తన చిన్నతనంలో పెద్దలు రామాయణం, మహాభారతం లాంటి కథలను చెప్పేవారు ఉన్నారు. వాటిలో మంచిని తీసుకుని స్ఫూర్తి పొందినట్లు పేర్కొన్నారు. దైవజనులు ఫాదర్ సాల్మన్ రాజు ఇక్కడ ఎంతో మంది పిల్లలకు ఉచితంగా విద్యాబోధన, ఉచిత వస్తే కల్పిస్తూ సేవలను అందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఇప్పుడు గొప్ప స్థానాల్లో ఉన్నవాళ్లు ఎందరో ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో, మిషనరీ పాఠశాలల్లో చదువుకున్న వాళ్లేనన్నారు. మైలవరంలో ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ టు స్కూల్లో చదువుకున్న విద్యార్థిని హరిణి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. విద్యతోనే ఉజ్వల భవిత ఉందన్నారు. అందరూ బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** మండలంలో ముండ్లపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం 17-04-2025 గురువారం శంకర్ నేత్రాలయం వారిచే నేత్ర శిబిరం, జనరల్ మెడిసిన్ నిర్వహించబడును అని జయప్రద ఫౌండేషన్ వారు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. పరీక్షలు అనంతరం అవసరమైన వారికి కంటి ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ చక్కటి అవకాశం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

## తడిసిన ధాన్యం, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** ఆరుగాలం పండించిన రైతన్నలకు అకాల వర్షాలు నష్టాలను మిగుల్చనున్నాయి. మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలకు మండలంలోని కల్లాలోని దాన్యం, మొక్కజొన్న తడిసిపోయాయి. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని కల్లాలలో తడిసిన ధాన్యాన్ని, మొక్కజొన్నలను రైతు సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నియోజకవర్గ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ ప్రభుత్వం తడిసినటువంటి పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని, ప్రస్తుత కాలంలో ఎరువులు, విత్తనాలు, కౌలు రేట్లు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో 1010, 1001 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, హెచ్ఎంటిలు, సన్న రకానికి చెందిన ధాన్యాన్ని కొనడం లేదని దీంతో రైతులు దళారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. రానున్న వ్యవసాయ సీజన్ లో త్వరితగతిన రైతులకు విత్తనాలు సకాలంలో అందజేయాలని, ప్రభుత్వం సైతం రైతు భరోసా ను త్వరితగతిన రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట కృష్ణ, షేక్ గౌస్ మియా, రైతులు భాస్కర్, పల్లెబోయిన ఉమా, పోటు సురేంద్ర, కాకనబోయిన ముక్కంటి, శరణం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాననికి కార్యక్రమానికి విరాళాలు



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పావన కృష్ణానది తీరమున పంచనారసింహ క్షేత్రమైన ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రతిరోజు జరుగు అన్నదానమునకు ఎన్.టీ.ఆర్. జిల్లా, రెడ్డిగూడెం మండలం, రుద్రవరం గ్రామస్తుడు రావుల సర్వేశ్వరరావు-రేఖ అనువారు రు.10,000లు నగదు రూపములో విరాళముగా సమర్పించినారని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.లక్ష్మణఇందిరాదత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేశారు.

## పూలే సినిమాను వెంటనే సెన్సార్ అనుమతులు ఇవ్వాలి



**సామాజికవేత్త పెంటి శ్రీనివాసరావు**

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పూలే సినిమాను వెంటనే సెన్సార్ అనుమతులు ఇవ్వాలి అని సామాజికవేత్త పెంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సెన్సార్ బోర్డుకి విజ్ఞప్తి చేశారు. సినిమా సామాజిక దృక్పథంతో వాస్తవిక పరిణామాలను చరిత్ర ఆధారాలతో నేటి సమాజానికి కళ్లకు కట్టినట్టుగా చూపించాలనే ఒక మంచి ఉద్దేశంతో బానిసత్వంకి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది జ్యోతిరావు పూలే జీవిత గాధను, సినిమాగా తయారుచేసిన దర్శకుడు అనంత్ మహదేవన్ రూపొందించి ఏప్రిల్ 11న విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో, ఈ సినిమా బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా తీశారనే ఫిర్యాదుల మేరకు సెన్సార్ బోర్డు సినిమా విడుదలకు నిరాకరించిన నేపథ్యంలో బహుజన సంఘాలు మేధావులు విద్యావేత్తలు ప్రతి ఒక్కరూ సెన్సార్ బోర్డు యొక్క వైఖరికి నిరసన తెలుపుతున్నారు. సినిమాను సామాజిక దృక్పథం తో మానవతా విలువలు కూడిన అంశాలను సమాజంలో చైతన్యం, తెచ్చినటువంటి పూలే దంపతుల యొక్క కథ నిర్మాణం జరిగిన, దానిని కొందరు పనికట్టుకొని ఆంక్షలు పెట్టడం పెత్తందారి వ్యవస్థను మరలా ప్రోత్సహించడమే కాబట్టి ఈ చిత్రాన్ని వెంటనే విడుదల చేసే విధంగా తగు చర్య వెంటనే తీసుకోవాలని సెన్సార్ బోర్డుకి ప్రభుత్వానికి ప్రజా సంఘాలు విద్యావేత్తలు స్వచ్ఛంద సంస్థలు ముక్తకంఠంతో కోరుచున్నాయని ఆయన అన్నారు.

## టీడీపీ నాయకులు నాగేశ్వరరావుకి మాతృవియోగం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు లంక నాగేశ్వరరావు (నాని)కి మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి లంక వెంకటరావమ్మ ఇటీవల తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెంకటరావమ్మ చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. లంకా నానిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ మంగారావు మృతికి ఘనా నివాళులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన కండక్టర్ ఉయ్యూరు మంగారావు (45) ఇటీవల గాలివాన భీభత్సం కారణంగా ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం జి.కొండూరు గ్రామంలోని మంగారావు నివాసానికి విచ్చేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగారావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాదం పప్పులతో కార్డియో మెటబాలిక్ ఆరోగ్యం, బరువు నిర్వహణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** కొత్త పీర్ రివ్యూడ్ ప్రచురణలో, ప్రపంచంలోని ప్రముఖ ఆరోగ్య, పోషకాహార నిపుణులు ప్రతిరోజూ బాదం తినడం కార్డియో మెటబాలిక్ ఆరోగ్యానికి అర్థవంతమైన ప్రయోజనాలను అంది స్తుందని తేల్చారు. 11 మంది శాస్త్రవేత్తలు, వైద్యులు బాదం, కార్డియో మెట బాలిక్ ఆరోగ్యంపై పరిశోధనలు చేయటంతో పాటుగా బాదం ప్రయో జనాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. ప్రతిరోజూ బాదం తినడం వల్ల గుండె ఆరోగ్యం, బరువు నిర్వహణ, గట్ మైక్రోబయోమ్‌కు మేలు జరుగుతుందని నిపుణులు కనుగొన్నారు. బాదం ఎక్కువగా తీసుకోవడం కొంతమందిలో కొద్దిపాటి బరువు తగ్గడానికి సహాయపడుతుందని కూడా ఈ పరిశోధన తేల్చింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 29 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఎనిమిదవ అడిషనల్ మెట్రో పాలిటన్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 29 మందిలో 11మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున మిగిలిన 18 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారి పై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## 16 తర్వాత కాలువలకు నీరు విడుదల

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ది.16.04.2025 తరువాత లోయరు పుల్లేరు కాలువ, బంటుమిల్లి కాలువ, అనుబంధ కాలువలకు కాలువలకు తాగునీటి అవసరముల నిమిత్తము మంచి నీటిని విడుదల చేయనున్నట్లు, సర్పంచులు, కార్యదర్శులు మీ మీ పరిధిలోని తాగునీటి చెరువులను యుద్ధప్రాతిపదికన నింపుకొనుటకు అన్ని ఏర్పాట్లతో సిద్ధముగా వుండవలసినదిగా తెలియచేస్తూ యిరిగేషన్ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. నీరు వచ్చిన వెంటనే ఆలస్యము చేయకుండా పూర్తి స్థాయిలో తాగునీటి చెరువులను నింపుకొని, చెరువులు నిండినట్లు వ్రాతపూర్వకముగా కార్యాలయమునకు తెలియచేయవలసినదిగాను, డిపార్టుమెంటుకు సహకరించి త్వరితగతిన చెరువులను నింపుకోవలసినదిగా గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు, అంగలూరు, చంద్రాల, పెంజంద్ర, చిత్రం, మామిడికోళ్ళ, పెసరమిల్లి, డోకిపర్రు, కూరాడ విన్నకోట, గాదేపూడి కార్యదర్శులకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గుడ్లవల్లేరు సెక్షన్, అసిస్టెంట్ ఇంజనీరు, కౌతరం సెక్షన్ తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఋణాలకు దరఖాస్తు చేసుకోండి

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గాలకు రాయతీపై స్వయం ఉపాధి రుణాల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 నుంచి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షాహిద్ బాబు షేక్ ప్రకటించినట్లు ఎంపిడిఓ టి.విజయసారథి తెలిపారు. సేవలు, రవాణ, వ్యవసాయ రంగాలకు ప్రాదాన్యంతో కృష్ణాజిల్లా పరిధిలో 840 యూనిట్లకు రూ.35.27 కోట్లు కేటాయించారు. దీనిలో రాయితీ మొత్తము రూ.13.91 కోట్లు కాగా బ్యాంకు రుణాలుగా రూ.19.59 కోట్లు మంజూరు కానున్నాయి. లబ్దిదారుల వాటాగా 1.76 కోట్లుగా నిర్దేశించిందని తెలిపారు. 21 - 50 ఏళ్ళ మధ్య వయసున్న వారు అర్హులని, తెలుపు రేషన్ కార్డ్, కుల, ఉపకుల ధ్రువీకరణ పత్రాలు, ఆదార్ కార్డ్‌తో https://apobmms.apcfss.in// ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, రవాణ పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, దరఖాస్తుదారులకు మండల స్థాయిలో ముఖాముఖీలు నిర్వహించి అర్హతల మేరకు ఎంపిక చేస్తారని ఎంపిడిఓ తెలిపారు. సేవా విభాగం సెక్టార్ టైపు-1 లో రూ.2.50 లక్షల నుంచి రూ.2.95 లక్షల వరకు రుణాలకు రాయితీ రూ.లక్ష వరకు ఉంటుందని, లబ్దిదారుని వాటా 5 శాతం, సేవా విభాగం సెక్టార్ టైపు-2లో రూ.3.10 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలను 40 శాతం రాయితీతో మంజూరు చేస్తారని, బ్యాంకు ఋణం 55 శాతం, లబ్దిదారుని వాటా 5 శాతం, రవాణ పథకం టైపు-1లో రూ.3 లక్షల వరకు లక్షకు మించకుండా 60 శాతం రాయితీతో మంజూరు చేస్తారని, బ్యాంకు ఋణము 35 శాతం లబ్దిదారుని వాటా 5 శాతం, రవాణ పథకం టైపు-2లో రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలను 40 శాతము రాయితీతో మంజూరు చేస్తారు. బ్యాంకు ఋణము 55 శాతం కాగా లబ్దిదారుని వాటా 5 శాతం, వ్యవసాయ పథకము క్రింద రూ. 10 లక్షలకు రూ.80 శాతం రాయితీతో 5గురు సభ్యుల బృందానికి డ్రోన్లు మంజూరు చేస్తారని, లబ్దిదారుని వాటా 5 శాతం కాగా మిగిలినది బ్యాంకు ఋణమని గుడ్లవల్లేరు మండలంలోని ఎస్సీ వర్గాలు రాయితీ స్వయం ఉపాధి ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ విజయసారధి తెలిపారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంకు కీలకపాత్ర

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ నూతన రీజనల్ మేనేజర్, ఎన్‌టీఆర్ జిల్లా డీసీసీ–డీఎల్ఆర్‌సీ కన్వీనర్ ఎం వీ తిలక్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ లక్ష్మీశ.. నూతన కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంక్‌ది కీలక పాత్ర అని.. డీసీసీ–డీఎల్ఆర్‌సీ కన్వీనర్‌గా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరువ చేయడంలో, వివిధ రకాల బ్యాంకు రుణాల మద్దతులోనూ సానుకూల దృక్పథంతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ వసతుల్లో లోపం ఉండకూడదు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్ వసతుల్లో ఎటువంటి లోపం ఉండరాదని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం హెచ్ బి కాలనీలో గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల 11 అన్నా క్యాంటీన్ ల నోడల్ ఆఫీసర్లు ప్రతిరోజు అన్న క్యాంటీన్ ని పరిశీలించాలని అక్కడ వసతుల్లో ఎటువంటి లోపం ఉన్న వెనువెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, వేసవి కాలంలో తగ్గట్టుగా ప్రజలకు నీడ కల్పించే విధంగా ప్రతి ఒక్క అన్నా క్యాంటీన్లో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## వేసవిలో తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### ఎంపీడీఓలతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేసవిలో తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపి తాగు నీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంఎల్ఏ కార్యాల యంలో నియోజవర్గంలోని ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న రక్షిత మంచినీటి చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు సమర్ధవంతమైన తాగునీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు అనువైన పనులపై సమీక్ష నిర్వహించారు. తక్షణ పరిష్కారాలు, శాశ్వత పరిష్కారాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన విజన్–2047 నియోజకవర్గ స్థాయి డాక్యుమెంట్ తయారీ, పీ–4 సర్వే, వసతి గృహాల మరమ్మత్తులపై చర్చించారు. సమావేశంలో ఇరిగేషన్‌శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓలు సుధా ప్రవీణ్, స్వర్ణభారతీ, మరియాదేవి, డాక్టర్ ఏ.వీ.రమణ, డీవీ.సుబ్బారావు పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణంకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు బిల్లులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మన ఇల్లు మన గౌరవం పథకంలో భాగంగా ఇంటి నిర్మాణాలు చేసుకునే పిఎంఏవై 1.0 లబ్ధిదారులకు ది. 20.3.2025 నుండి 28.03.2025 వరకు నిర్వహించిన ఏఎఫ్ఏ సర్వే ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బిసి లబ్ధిదారులకు అదనంగా 50000, ఎస్టీ లబ్దిదారులకు 75000 అదనంగా చేకూరుస్తాం అని చెప్పిన విధంగానే గుడ్లవల్లేరు మండలంలో 598 మందికి బిల్లులు పెట్టగా, 579 మందికి వారి ఖాతాలో జమ అయినట్లు గుడివాడ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం రామోజీ నాయక్, గుడ్లవల్లేరు మండల హౌసింగ్ ఏఇ ఆలపాటి సురేంద్ర లు తెలియచేసారు. ఖాతాలో జమ అయిన లబ్ధిదారుల జాబితాలను గ్రామాల వారీగా పంచాయతీ, సచివాలయాల నోటీస్ బోర్డులో పొందుపరచటం జరిగినదని ఏఇ సురేంద్ర తెలిపారు.

# నగరాభివృద్ధికై శాకాధిపతులతో సమీక్ష సమావేశం

### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర అభివృద్ధికై శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో శాఖాధిపతులతో ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరాభివృద్ధికై జరుగుతున్న పనులను సమీక్షించారు జరగవలసిన పనులను చర్చించారు, ఇంజనీరింగ్ సిబ్బంది త్వరగా సాంక్షన్ అయిన ఇంజనీరింగ్ పనులను పూర్తి చేయాలని, శాంక్షన్ అవటమే కాకుండా కార్యాచరణలో కూడా అభివృద్ధి కనపడాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఎస్టేట్లు అన్ని ఫైర్ ప్రూఫ్‌గా ఉండాలని, దానికి ఫైర్ ఆఫీసర్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అనధికార హోర్డింగ్ లను, కట్టడాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో ప్రజల సమస్యలను తక్షణమే తీర్చాలని నగరాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, టిపిటి కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి.సత్య కుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు.సి.డి పి.వెంకటనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా మా ప్రభుత్వం తీర్చిదిద్దనుంది





**పెడన,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తమ ప్రభుత్వం త్వరలో తీర్చిదిద్దనుందని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక బంగ్లా స్కూలులో ఏర్పాటుచేసిన ప్రత్యేక అవసరాలు కలిగిన విదార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని, విద్యా,వైద్య పరంగా ఈ విద్యార్థులను మిగతా విద్యార్థులతో సమానంగా పోటీ పడే విధంగా వారిని తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వ సంకల్పన్నీ విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు అని, తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా పరంగా విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకు వచ్చే విధంగా ప్రణాళికలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రూపకల్పన జరుగుతుందని తెలిపారు.అలాగే దివ్యాంగ పిల్లలు వారి విద్యా బోధనకు అన్ని రకాల సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లో మొత్తం 24 మంది పిల్లలకు రూ.1.55 లక్షల విలువైన ట్రై సైకిల్ లను అందజేశామన్నారు. అంతేగాక ఇంకా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి ఎం.ఫణి ధూర్జటి, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, మున్సిపల్ కమిషనర్ మన్నం గోపాలరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఎక్కల శ్యామలయ్య, సెలపాటి వీరప్రసాద్, సీరం ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.



## అపార్ట్మెంట్‌లలో అగ్ని ప్రమాదాలపై అవగాహన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అపార్ట్మెంట్లు గ్రూప్ హౌస్‌లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడో రోజు బుధవారం ఫైర్ స్టేషన్ అధికారి పిఎస్ వి వి ప్రసాద్ నేతృత్వంలో6వ వార్డులోని అమృత హైట్స్ అపార్ట్మెంట్, పరిసర ప్రాంతాలలోని గృహిణులకు అగ్ని ప్రమాదాలు వాటిని నియంత్రించే పద్ధతిపై డెమో ద్వారా వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో వివరిస్తూ విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు నీటిని వాడకుండా ఇసుక డ్రై కెమికల్ పౌడర్ ఏవిధంగా వాడాలో తెలియజేశారు. గ్యాస్ సిలిండర్ వాడకం గురించి వాటి వలన ఏర్పడే ప్రమాదాలు పై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను కరపత్రాలు ముద్రించి పంచి పెట్టారు.

## దానాలోకెల్లా గొప్పది అన్నదానం..



**పెడన, మేజర్ న్యూస్ :** పేదవాడి ఆకలన్నీ తీర్చే అన్నదాన కార్యక్రమం దానాల్లో కల్లా గొప్పది అని అటువంటి కార్యక్రమాన్ని ఈరోజు కృష్ణాజిల్లా 15.4.1989 పోలీస్ బ్యాచ్ ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమం లేక అనాధాశ్రమంలో అన్న సమారాధన నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పెడన పట్టణంలో అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోని వృద్ధులకు చేయటం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీఆర్. గంగాధర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో గల అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోనే వృద్ధులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మనం ఎంత హోదాలో ఉన్న ఎంత సంపాదించినా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపడితేనే సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. 1989 పోలీస్ బ్యాచ్ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. అనంతరం దివ్యాంగులైన భార్యా భర్తలు ఇద్దరు మల్లేశ్వరరావు, చౌడేశ్వరి దంపతులు ఇటువంటి నిరుపేద వృద్ధులకు అమ్మ ఫుడ్ ఫౌండేషన్ ద్వారా అన్న దాన కార్యక్రమాలు గత పది సంవత్సరాలుగా నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆ దంపతులను సత్కరించి కొంత నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో1989 పోలీస్ బ్యాచ్, పెడన ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఈనెల 24న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఈనెల 24వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో కార్మికులంతాపాల్గొని విజయవంతం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు కోరారు. బుధవారం స్థానిక టిటిడి కళ్యాణమండపం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని తాము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారని, అధికారంలోకి వచ్చిన సందర్భంగా అభినందిస్తూ ఒకసారి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని రెండోసారి కలసి ఆయా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో కూడా ప్రకటించిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచినా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించకపోవడం విచారకరమని, తమ న్యాయమైన కోరికలు సాధన కోసం ధర్నాకు రాష్ట్ర బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు 24న మచిలీపట్నంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తో పాటు ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్లు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏండి కరిముల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాదాసు కుమార్ పెనుమూడి చంద్రశేఖర్ కార్పెంటర్స్ యూనియన్ నాయకులు నలకుర్తి వెంకటరావు( యేసు) శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పల్లెపండుగ.. ప్రగతిపథంలో పల్లెలు

### కట్టుబడిపాలెంలో రూ.20.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

### ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో పల్లెపండుగ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. పల్లెలు ప్రగతిబాట పడుతున్నాయి. మౌలిక వసతుల కల్పనతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జి.కొండూరు మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో రూ.20.50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు వెచ్చించి 320 మీటర్ల పొడవునా నిర్మించిన సీసీ రోడ్లను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కట్టుబడిపాలెంలో ఇళ్లస్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు. ఇటు అభివృద్ధితో పాటు అటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తామన్నారు. ఇప్పటికే పింఛన్లు పెంపు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ సాయం కూడా వెంటనే రికార్డు స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. పి 4 విధానంతో పేదరికం నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలో ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధితో మన ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### గడ్డమణుగులో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వ పాలనలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయి. మైలవరం నియోజకవర్గంలో 'పల్లెపండుగ'లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జి.కొండూరు మండలంలో బుధవారం నిర్వహించిన పల్లెపండుగ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గడ్డమణుగు గ్రామంలో రూ.20 లక్షలతో 395 మీటర్ల పొడవునా నిర్మించిన 2 సీసీ రోడ్లను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ప్రారంభించారు. ముందుగా గోకులం షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధ్వంస పాలనలో రహదారుల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మాజీ సీఎం జగన్ అప్పులు చేసి కేవలం బటన్ మాత్రమే నొక్కాడని అన్నారు. దాని కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారన్నారు. కానీ నేటి కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.27.52 కోట్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయగా, దాదాపుగా అన్ని గ్రామాల్లో పనులు పూర్తి అయినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జి.కొండూరులో పల్లెపండుగలో నిర్మించిన

## సిమెంట్ రహదారుల ప్రారంభోత్సవం

### సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** భారత ప్రధాన మోడీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు చక్కదిద్దుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో రూ.59.50 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 917 మీటర్ల పొడవునా నిర్మించిన 5 సిమెంట్ రహదారులను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెల్లో రహదారులు నూతన శోభను సంతరించుకుంటున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చిన సీఎం చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. రూ.4,500 కోట్ల ఖర్చుతో చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పిస్తూ పల్లెల్లో మళ్లీ వెలుగులు తెలుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తమ ప్రసూతి సేవలు అందించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నిరుపేదల వచ్చే ప్రభుత్వ వైద్యశాలలో ఉత్తమ ప్రసూతి సేవలు అందించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన గైనకాలజిస్ట్ బాధ్యత స్వీకరించిన డాక్టర్ బండి నాగశ్రీ బుధవారంఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండకూడదు




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజి రోడ్, ఈట్రీట్, పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చెత్త సేకరణ నిరంతరాయంగా జరుగుతుండాలని, ప్రతిరోజూ ఇంటివద్దనే చెత్త సేకరించి ప్రజలకు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, 100% చెత్త సేకరణ ఇంటి వద్దనే జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా అవసరమైన వాహనాలను ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయం పరుచుకొని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం ఇంజనీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిరోజు వ్యర్థాల సేకరణ 100% జరగాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వంటి విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

### స్మార్ట్ మీటర్ అమర్చడాన్ని అడ్డుకున్న సీపీఎం నాయకులు




**జగ్గయ్యపేట ఏప్రిల్ 16 మేజర్ న్యూస్:** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బుధవారం పోల్ రెడ్డి తిరుపతిరెడ్డి కిరాణా షాప్ కు స్మార్ట్ మీటర్ బిగిస్తుండగా షాప్ యజమానితో కలిసి సిపిఎం పార్టీ నాయకులు స్మార్ట్ మీటర్ బిగించడాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కిరాణా షాపుకు బిగించినటువంటి స్మార్ట్ మీటర్ ను తొలగించి మరల పాత మీటర్ ను బిగించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచమని హామీ ఇచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సభలలో ఇదే విషయాన్ని చెప్పారని, వైసిపి ప్రభుత్వం రకరకాల పేర్లతో విధించిన 32,160 కోట్లు, మరో 17,137 కోట్లు ట్రూ అప్, సర్దుబాటు భారం కూడా ఉందన్నారు. ఇటువంటి బారాలతో కృంగిపోయిన రాష్ట్ర ప్రజానీకం చంద్రబాబు మాటలతో ఊరట చెందారని, ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్తు రంగానికి సంబంధించి కొన్ని కీలక అంశాలపై తెలుగుదేశం పార్టీ కూటమి అధికారానికి వస్తూనే ఏడు శ్వేత పత్రాలను విడుదల చేసిందని వాటిలో విద్యుత్ రంగం చాలా ముఖ్యమైనది అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న గా నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని పిలుపునిచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని మర్చిపోయారని, షాపులకే కాదు ఇళ్లకు సైతం స్మార్ట్ మీటర్ పెట్టటాన్ని వ్యతిరేకించండి అని రానున్న కాలంలో విద్యుత్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని, స్మార్ట్ మీటర్ లను పెట్టడాన్ని ఈ కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అధికారంలో..
## ఏపీలో రూ.281.38 కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు



**జి.కొండూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. జి.కొండూరు మండలంలోని 7 గురు లబ్ధిదారులకు రూ.3,28,197లు మంజూరయ్యాయి. జి.కొండూరు కమ్యూనిటీ హాల్లో ఈ సొమ్మును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో బుధవారం అందజేశారు. వీటితోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 23,418 మంది పేదలకు రూ.281.38 కోట్లను ప్రభుత్వంఅందించిందన్నారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. తమకు ఈ సాయంతో మరింత భరోసా కల్పించినట్లు అవుతుందని లబ్ధిదారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు గాంధీ, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారిణి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారిని డిఎంఎఫ్ విజయ కుమారి సందర్శించడం జరిగింది. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం ధర 2320రూ. సాధారణ రకం 2300 మద్దతు ధర నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. కావున రైతులు పిపిసి ద్వారా ధాన్యం అమ్ముకోవాలని తెలియజేశారు. రైతులు దళారులు మిల్లర్లు వద్దకు వెళ్లి వారి మోసపూరిత మాటలు నమ్మవద్దని అలా వెళ్తే నష్టపోవద్దని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు గోనె సంచులు హమాలీ, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలియజేశారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు ఏర్పడి రెండు మూడు రోజులు వర్ష సూచన ఉన్నందున రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తరలించటం లేదా సురక్షిత ప్రాంతానికి తరలించి దాన్యం తడవకుండా భద్రపరచుకోవాలని వారు సూచించారు. రైతులు వాట్సాప్ ద్వారా 73 37 35 93 75 నంబర్ ద్వారా ధాన్యం కొనుగోలుకి షెడ్యూల్ చేసుకుని నేరుగా ధాన్యం అమ్మకం చేసుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ఏ. భవాని ఏవో వరలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం కడు రమనీయం అతి శోభాయామనం
### శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం
### ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**వీరులపాడు, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** అత్యంత శోభాయ మానంగా శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం లో నిర్మించినటువంటి కార్యాలయాన్ని, యాగ శాల, దేవాలయ ముఖ ద్వారాన్ని కూటమి నేతలు, దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి బుధవారం నాడు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జుజ్జూరు గ్రామంలోని గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవాలయం అత్యంత ప్రాచీనమైన దేవాలయంగా ఉన్న దేవాలయాన్ని ఆధునికరించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఇక్కడ స్వామి వారి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయని చుట్టు పక్కల గ్రామాల వారందరూ స్వామి వారిని దర్శించుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ప్రజాదర్బార్ సమస్యలను త్వరగతిన పరిష్కరించండి
## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పాత సినిమా హాల్ సెంటర్ జమ్మిచెట్టు సెంటర్ రామాలయం వద్ద గల ఫంక్షన్ హాల్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటైన ప్రజాదర్బార్ ముఖ్యమంత్రి ఆలోచన అని దీని ద్వారా ప్రజల యొక్క సమస్యలు అర్జీ రూపంలో ఇవ్వడం వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పంపడం జరుగుతుందని ప్రతి ఒక్కరి సమస్య కూడా త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజాదర్బార్లో మొత్తం సమస్యలు 112 రాగారెవిన్యూ విభాగంలో 33,పెన్షన్లు 24,స్థలాలు 26,రేషన్ కార్డులు 8, ఇతర సమస్యలు 21రావడం జరిగిందని ప్రతి ఒకొక్క సమస్యను అనుకున్న సమయంలో పూర్తి అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.ఇంతే కాకుండా ప్రతి గ్రామం నుండి కూడా వారి యొక్క గ్రామ అభివృద్ధి చేయాలని డ్రైన్లు, సిసి రోడ్లు, డొంక రోడ్లు, స్మశాన వాటికలు, కంప చెట్లు తొలగించడం,కరెంట్ సమస్యలు,యువత ప్లేగ్రౌండ్, పెనుగంచిప్రోలు గుడి దగ్గర రోడ్డు తుఫాన్ కాలనీలో సైడ్ డ్రైన్ లు,పోలీస్ స్టేషన్ దగ్గర టాయిలెట్లు ఇంకా ఇతర సమస్యలు ఉన్నవని వాటిని త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నడూ లేని విధంగా బీసీ సంక్షేమానికి భారీ నిధులు



**నందిగామ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు కేవలం ప్రకటనలకు, వైసీపీ నాయకులకు రాజకీయ ఉపాధి కల్పనకే పరిమితమయ్యానీ గత వై.సి.పి ప్రభుత్వాన్ని వీరంకి వీరాస్వామిన్ విమర్శించారు. బుధవారం నాడు రైతు పేట పార్టీ నుండి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకతో బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభం వచ్చిందని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడువీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు.అధికారంలోకి వచ్చిన రోజు నుండి బీసీ కులాల అభ్యున్నతికి గౌరవ ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తూ వస్తున్నారని 2024 –25 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు రూ 39007 కోట్లు,2025 26 బడ్జెట్లో బీసీలకు రూ 45 వేల కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబునాయుడుగారికే దక్కిందని ఈ సందర్భంగా వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఒకవైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నారని వీరాస్వామిన్ పేర్కొన్నారు.బీసీ రక్షణ చట్టాన్ని త్వరలో తీసుకొస్తారని చట్ట సభల్లో బీసీలకు 33% మేరా సీట్లు కేటాయింపు పై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపారని వీరాస్వామిన్ తెలిపారు.నామినేటెడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చర్యలు తీసుకుంటున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు బీసీ నాయకులు మన బీసీలకు తెలియజేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా మనమందరం కలిసికట్టుగా పనీ చేయాలని వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, బిజెపి నాయకులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## ఆన్లైన్ రసీదులు పంపిణీ చేసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆన్లైన్ రసీదులు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు బలాన్ని, బలగాన్ని అందిస్తాయని, రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లో నియోజక వర్గంలోనే మొట్టమొదటి పిఎసిఎస్ నగదు ఆన్లైన్ రసీదు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా 'గోపు' మాట్లాడుతూ ఇక నుండి ప్రతి లావాదేవీ కూడా ఆన్లైన్ ద్వారానే జరుగుతుందన్నారు. రైతులు పుప్పాల రేణుకమ్మ, మురాల శ్రీను, ఆత్మూరి కృష్ణ నగదు చెల్లించగా వారికి ఆన్లైన్ రసీదు ఇవ్వడం జరిగింది. జనసేన ఇంచార్జి దివి మహేష్, గణపబత్తుల చూఢా మణి రావు, జొన్నల నాగమల్లేశ్వర రావు, సెక్రెటరీ అడపా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని సన్మానించిన పదోన్నతి పొందిన ఉద్యోగులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల వీఆర్వోలు నుండి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం
### ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**కంచికచర్ల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. బుధవారం కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు, కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుట కొరకే ప్రతి బుధవారం మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జయంతి 125వ ఉత్సవాలు



**నందిగామ, ఏప్రిల్ 16, మేజర్ న్యూస్:** అమరజీవి,త్యాగజీవి,ధన్యజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ కార్యక్రమంగా జయంతి ఉత్సవాలు ఈ ఏడాది అంతయూ ప్రకటించిన దరిమిలా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పిలుపు మేరకు ఈరోజు నందిగామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో 12 నెలలపాటు ప్రతినెలా 16 వ తారీఖున 12 కార్యక్రమాలు చేయుటకు నిశ్చయించారు.ఈ సందర్భంగా ఈరోజు స్థానిక గాంధీ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా ప్రజలకు, పాదాచారులకు మహిళలకు పుచ్చకాయ ముక్కల మజ్జిగ ప్యాకెట్లు పంపిణ చేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల శ్రీనివాసరావు,పరిశె మల్లికార్జునరావు, పులిపాటి సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 1989 సంవత్సరం పోలీస్ బ్యాచ్ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మనం ఏదైనా సాధించగానే సాధించిన దానితో మన జీవితాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి, మన కుటుంబానికి ఏమేమి చేయాలి అని ఆలోచిస్తూ ఆ విధంగా మన అడుగులు వేస్తుంటాం. అయితే 1989వ సంవత్సరంలో కానిస్టేబుల్స్ గా పోలీస్ శాఖలోకి ఎంపికైన సిబ్బంది, వారు సాధించిన దానిలో కొంత భాగం ప్రతి సంవత్సరం ఒకచోట చేరి నిరాశ్రయులైన, సహాయం కోసం అర్జించే వారికి అందిస్తున్న వితరణ, అన్నదాన కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. 1989 సంవత్సరం బ్యాచ్ వారు పోలీస్ శాఖలోకి ప్రవేశించి 36 సం.లు పూర్తి చేసుకుని 37వ సం.లో అడుగుపెడుతుండగా, అందుకోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెడనలో అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, హాజరయ్యారు. 70 మందితో నడపబడుతున్న అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో జిల్లా ఎస్పీ వారందరికీ స్వయంగా వడ్డించి, వారి యొక్క వివరాలను తెలుసుకొని వారితో సరదాగా కాసేపు ముచ్చటించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ ఈ సంస్థను నిర్వహిస్తున్న భార్యాభర్తలు ఇరువురు వికలాంగులు అయినప్పటికీ, తమ తోటి వారి కడుపు నింపాలని, అనేక సంవత్సరాల నుండి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, బుధవారం 1989వ సంవత్సరం బ్యాచ్ పోలీస్ సిబ్బంది ఇందులో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎస్పీ తెలిపారు. మనం ఒక మెట్టు ఎక్కగానే మన చుట్టూ ఉన్నవారికి కూడా సేవ చేయాలనే ఆలోచన అనేది చాలా అభినందనీయమని, పోలీస్ శాఖలోకి ప్రవేశించిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఏదో ఒక ఆర్గనైజేషన్ ద్వారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటూ, సేవ చేస్తున్న సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు చూసిన అనేక బ్యాచ్ లో ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ,పోలీస్ అంటే కరుకుతనమే కాదు సేవాగుణంలోనూ ముందుంటారని రుజువు చేయడంలో మీది బెస్ట్ బ్యాచ్ అవుతుందని ఎస్పీ తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని, సిబ్బంది అంతా ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీస్ ప్రతిష్ట పెంపొందించాలని తెలిపారు. అనంతరం అమ్మ ఫుడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకుల కు 1989 బ్యాచ్ సేకరించిన ఆర్థిక భరోసాను ఎస్పీ చేతుల మీదుగా వారికి అందజేశారు.

# పంట నష్టం వాటిల్లిన రైతులను ఆదుకోండి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులకు ఆరుకాలం కష్టించి పండించిన వరిపంట మిర్చి, బొప్పాయి మామిడి పంటలు పూర్తిగా తడిసి కోనేనాదుడు లేక రైతులు కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతే బొప్పాయి మామిడి పంటలు గాలులకు నేలరాలి పడిపోయాయని వీరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఎ. కొండూరు మండలంలో ఈదురు గాలులతో పడిపోయిన నిమ్మ తోటలను రైతుసంఘం సీనియర్. నాయకులు దాడి ఆదినారాయణ తో కలిసి గొల్లమందల, కోడూరు, కంభంపాడు, రేపూడి, మాధవరం పలు గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. అనంతరం డేవిడ్ విలేకరులతో మాట్లాడుతూ పూత పిందే దశలో వడగండ్లు ఈదురు గాలులతో వర్షం రావటంతో పూర్తిగా పూత పిందే రాలిపోయాయనిబలమైన ఈదురు గాలులకు చెట్లు పడిపోవటం జరిగిందని ఆయన తెలిపారు.ఈ మండలంలో బొప్పాయి పంట పూర్తిగా నేలకొరిగిందని వరిధాన్యం వర్షాలకి తడిసి ముద్దయిందని రైతులను ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనాలని డేవిడ్ డిమాండ్ చేశారు గొల్లమందల గ్రామంలో బుజంగరావు అనేరైతు రెండెకరాల నిమ్మతోటను అప్పులు తెచ్చి గత ఆరు సం.లనుండి కస్టపడి పెంచి ఈ సంవత్సరం బాగా కాపు వచ్చి కాయ కోసే అమ్మి బాకీలు తీర్చుకుందాం అని ఆశించిగా ఈ సమయంలో అకాలవర్షం ఈదురు గాలులు రావటంతో కాయలు రాలిపోయి చెట్లు పడిపోయాయని బాకీలు ఎలా తీర్చాలో తెలియటంలేదని సంఘ నాయకుల వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. ఇంతవరకు రెవిన్యూ అధికారులు గాని ఉద్యానవన అధికారులు గాని రాలేదని సంఘ నాయకులకు తెలిపారు.

రైతులకు ఇంత పెద్దమొత్తంలో నష్టం వస్తే అధికారులకు పట్టదా ప్రభుత్వం వెంటనే క్షేత్ర స్థాయిలో అధికారులను పంపి పడిపోయిన నిమ్మ చెట్లను పరిశీలించి నష్టాన్ని అంచెనా వేసి నిమ్మతోటల రైతులను ఆదుకోవాలని డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గద్దల వెంకటేశ్వరరావు, వీరయ్య,సుబ్బారావు, పరికల కోటేసు, అంజయ్య పలువురు పాల్గొన్నారు.



## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలోచిల్లకల్లు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో సైన్స్ కార్యక్రమాలలో పాల్గొని ప్రైజులు సాధించిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదగా ఘన సన్మానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల జగ్గయ్యపేటలో జరిగింది. చిల్లకల్లు సైన్స్ కాంప్లెక్సెక్రటరీ జిల్లేపల్లి సుదానంద్ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వివిధ సైన్స్ కార్యక్రమాలలో చిల్లకల్లు కాంప్లెక్స్ నుండి రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే తాతయ్య అభినందించారు. సన్మాన గ్రహీతలుగాజి. చంద్రశేఖర్ బాయ్స్ హై స్కూల్ జగ్గయ్యపేట,కారిచర్ల శ్రీదేవి డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, జగ్గయ్యపేట, వెంకట రమణమ్మ గర్ల్స్ హై స్కూల్ జగ్గయ్యపేట, నగీన గురుకుల వత్సవాయిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ సుజాత, వైస్ ప్రిన్సిపల్ శౌరమ్మ, జిల్లేపల్లి సుదానంద్, శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు కట్టా నరసింహారావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్ కార్యక్రమంపై అవగాహన



**పమిడిముక్కల ఏప్రిల్ 16 మేజర్ న్యూస్ :** పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భా గంగా మండల పరిధిలోని కృష్ణాపురం శివారు దేశన్న పాలెం గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రంలో 1000 రోజుల సంరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ఏం.ఝాన్సీరాణి మాట్లాడుతూ 1000 రోజులు అంటే గర్భధారణ మొదలు పుట్టిన బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చేవరకు అని, మొదటి 1000 రోజులు పిల్లల జీవితంలో అత్యంత ముఖ్యమైన సమయమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తుకు, ఆరోగ్యానికి బలమైన పునాది వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తల్లి గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం వాడటం, కనీసం 4 సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా వేసుకుంటూ తగినంత విశ్రాంతి తీసుకోవాలని, మానసికంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటం వలన తల్లి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందన్నారు. అలాగే పోషణ ట్రేకర్ యాప్ లో స్వీయ-నమోదు విధానం గురించి లబ్దిదారులు స్వయం గా తమంతట తామే నమోదు చేసుకునే విధానాన్ని చూపించారు. సంబంధిత అంగన్ వాడి కేంద్రాన్ని ఎంచుకొని అందుబాటు లో ఉన్న సేవలను వీక్షించవచ్చునని తెలిపారు. అలాగే బిడ్డ పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పుట్టిన 1 గంటలోపు ముర్రు పాలు ఇవ్వటం గురించి, దాని ప్రయోజనాలు వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి కార్యకర్త పి.గంగా భవాని, పలువురు తల్లులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశని కలసిన ఎమ్మెల్యే వసంత

**జి కొండూరు మేజర్ న్యూస్ :** కలెక్టర్ జి.లక్ష్మీశ ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం విజయవాడలో కలెక్టర్ వారి కార్యాలయంలో కలిశారు. మైలవరం నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## జేసీను సన్మానించిన పదోన్నతి పొందిన ఉద్యోగులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్‌లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మను వారి చాంబర్లో ఇటీవల వీఆర్వోలు నుండి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు పాల్గొన్నారు

## నిబంధనలు అతిక్రమించి అమ్మకాలు జరిపితే వైన్ షాపులపై కఠిన చర్యలు

### ఎక్సైజ్ సూపర్డెంట్ జి గంగాధర్ రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నిబంధనలు అతిక్రమించి అమ్మకాలు జరిపితే వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం వ్యాపారులను హెచ్చరించిన ఎక్సైజ్ సూపర్డెంట్ జి గంగాధర్ రావు,ఇటీవల సోషల్ మీడియాలో పమిడిముక్కల తాడంకి గ్రామం బుల్లి వైన్ షాప్ లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు చేస్తున్నా రని వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందించారు.ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు, బార్లు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై తనిఖీలు నిర్వహించే పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తామని జి గంగాధరరావు అన్నారు.

## నీటి తీరువా పన్నును ప్రాధాన్యతతో వసూలు చేయాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో నీటి తీరువా పన్నును అత్యధిక ప్రాధాన్యతతో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెవెన్యూ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32 కోట్ల రూపాయల నీటి తీరువా పన్ను వసూలు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 9 కోట్ల రూపాయలు వసూలు చేశారన్నారు. మిగిలిన పన్ను కూడా రైతుల నుండి సత్వరమే వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పన్ను ద్వారా పంట కాలువల మరమ్మతులు చేపట్టుటకు ఎంతో వీలుంటుందన్నారు. భూముల క్రమబద్ధీకరణ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అభ్యంతరం లేని పోరంబోకు భూములలో ఎవరైనా అక్రమంగా నివసిస్తూ ఉంటే గుర్తించి వారి చేత క్రమబద్ధీకరణకు దరఖాస్తులు పెట్టించాలని సూచించారు.సబ్ డివిజన్లు సజావుగా చేయాలన్నారు.ఈ వర్చువల్ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓ లు స్వాతి, బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## అవనిగడ్డ ఏఎంసీ చైర్మన్‌గా కొల్లూరి వెంకటేశ్వరరావు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఏఎంసీ నూతన చైర్మన్‌గా నియమితులైన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. బుధవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెదపాలెం సర్పంచ్ దున్నా రాజేష్, నీటి సంఘం అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు చందన నరసింహారావు, పూతబోయిన కరుణకుమార్, బండ్రెడ్డి హరి, మేడికొండ విజయ్, మండలి సుధీర్, తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సేవలు భేష్..



## ఉచిత వైద్య సేవల శిబిరం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ మేజర్ న్యూస్ :** పేద, బలహీన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అద్భుతమై వైద్య సేవలకు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు ఆసుపత్రులు సహకరించేందుకు ముందుకు రావడం అభినందనీయం అని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్‌సింగ్ నగర్ లెనిన్ సెంటర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ కేశవరపు సాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించేందుకు ఎప్పుడు ముందుంటుందన్నారు. దాదాపు 180 పైగా వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యం కూడా ఉచిత వైద్యం అందించేందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి మెగా వైద్య శిబిరాలు సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. సంధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య పరీక్షల్లో దాదాపు 25 మందికి కంటి ఆపరేషన్లు అవసరమయ్యాయని వారందరికీ ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ సురేష్, చర్మవ్యాధుల నిపుణులు గుత్తా శివాజీ పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు షేక్ పర్వీన్, యలవర్తి శ్రీకాంత్, బంగారు నాయుడు, షేక్ గౌసియా, వేల్పుల రాజేష్, చింతా శ్రీను, జిమ్ శీను, గద్దం శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



## మోదుమూడి రామాలయంలో అన్న సంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సీతా రాముల కళ్యాణం సందర్భంగా మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలోని సీతా రామచంద్ర స్వామి దేవాలయం వద్ద బుధవారం అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, సిఐ యువ కుమార్, డి సి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్ రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వెంకట్రాం ప్రారంభించగా వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు బచ్చు గదాధర్ బచ్చు జగదీష్ ఆలయ కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ పార్టీని అణచివేసే కుట్రలు సాగనివ్వం..

## కక్షపూరితంగానే ఈడీ ఛార్జిషీటు

### భాజపా వ్యవహారశైలిపై సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు ఆగ్రహం

**విజయవాడ మేజర్ న్యూస్ :** మతతత్వ రాజకీయాలకు కేంద్రబిందువైన భారతీయ జనతా పార్టీ.. ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కొత్త కోణంలో కుట్రలు చేస్తుందని సీడబ్ల్యూసీ సభ్యులు, ఏపీసీసీ పూర్వ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో సోనియా, రాహుల్‌పై ఛార్జిషీట్ దాఖలు చేయడాన్ని ఖండిస్తూ రుద్రరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు దశాబ్ధాల నాటి నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వ్యవహారంలో అంతా చట్టబద్ధంగానే జరిగినప్పటికీ కేవలం కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు ఛార్జిషీట్లు అంటూ బీజేపీ హడావుడి చేస్తుందన్నారు. రెండు సంస్థల మధ్య జరిగిన వ్యాపార లావాదేవీలపై ఈడీ కేసులు బనాయించడం చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసినప్పటికీ బీజేపీ డ్రామా ఆడుతుందని ప్రజలు గుర్తించారన్నారు. దేశంలో కాంగ్రెస్ ఎదుగుదలను బీజేపీ జీర్ణించుకోలేకపోతుందని అందుకే దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను సొంత ఏజెన్సీలుగా వాడుకుంటుందని ఆరోపించారు. దేశంలో బీజేపీ మతతత్వ రాజకీయాలను ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలను కేసుల పేరుతో బయపెట్టినట్లుగా కాంగ్రెస్ పార్టీని భయపెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు సాగనివ్వబోమని రుద్రరాజు స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర సమరయోధులను, దేశ మహోన్నత నేతలను, వారు చేసిన కృషిని బీజేపీ అవమానపరుస్తోందన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని వ్యాఖ్యానించారు. బీజేపీ చేస్తున్న నీచ రాజకీయాలకు, ప్రతీకార చర్యలకు ఇది నిదర్శనం అన్నారు. త్వరలో బీజేపీ మీద ప్రజలే ఛార్జ్‌షీట్ వేసే సమయం దగ్గరపడిందన్నారు. కార్పోరేట్ శక్తులకు దేశాన్ని ఎలా దోచిపెడుతున్నారో ప్రజలు గ్రహిస్తున్నారని రుద్రరాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఖచ్చితంగా న్యాయ పోరాటం చేస్తామని, చివరకు సత్యమే గెలుస్తుందన్నారు.



# రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

## సెంట్రల్ ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 1200 ఓటర్లకు పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలలో గల ఓటర్లను కొత్త పోలింగ్ కేంద్రాలకు షిఫ్ట్ చేసే విధంగా చర్చించారు. అందుకు అనుగుణంగా 50 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. 18 సం.లు నిండిన నూతన ఓటర్ల ఎన్రోల్మెంట్ ల గురించి చర్చించారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించాలని వారి పేర్లను ఎన్రోల్ అయ్యేటట్టు చూసుకోవాలని అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు కొరకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రానిక్ పార్టిసిపేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఈఆర్వో లైన విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్ పి సత్యకుమారి, సెంట్రల్ తాసిల్దార్ వెంకటరామయ్య, నార్త్ తహసిల్దార్ సూర్యారావు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్ వీరభద్రరావు (సిపిఐ), ఎం వినోద్ కుమార్ (బీఎస్పీ), ఎన్ వెంకట్ (బిజెపి), ఎన్ సాంబశివరావు (టిడిపి) జి సుందర్పాల్ (వైఎస్ఆర్సిపి), బి వంశీకృష్ణ (జనసేన పార్టీ) పాల్గొన్నారు.

# ఎన్ఐఐటీ, యూనివర్సిటీ ఆఫ్ ఫ్యూచర్‌లో అడ్మిషన్లు

## మెరిట్ ఆధారంగా 100 శాతం స్కాలర్‌షిప్



**విజయవాడ మేజర్ న్యూస్ :** గుజరాత్ లోని యూనివర్సిటీ ఆఫ్ ద ఫ్యూచర్, ఎన్ఐఐటీలలో అడ్మిషన్ల కోసం బుధవారం విజయవాడ కీ హోటల్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దరఖాస్తు చేసుకునే వారు తాము ఇష్టపడే విభాగంలో ప్రవేశం పొందవచ్చని, వంద శాతం వరకు మెరిట్ ఆధారిత స్కాలర్షిప్‌లను పొందవచ్చని యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాలన్ ప్రకాష్ తెలిపారు. ఉన్నత విద్యలో నూతన ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో యూనివర్సిటీ ఆఫ్ ది ఫ్యూచర్, ఎన్ఐఐటీ విశ్వవిద్యాలయం ప్రారంభించామని వివరించారు. ఇటీవల ఇంటర్ బోర్డు పరీక్షలకు హాజరైన 12వ తరగతి విద్యార్థులకు తాము అందించే కోర్సులు, ఫీజులు, స్కాలర్ షిప్ లపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా ఈ ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఏఐ అండ్ డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటి, ఆటోమేషన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీ లో బి.టెక్, బీబీఎ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లో డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్లలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రోగ్రామ్లను ఎన్ఐటీ విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జేఈఈ స్కోర్లతో దరఖాస్తు చేసుకుని ఎంపికైన తర్వాత, మీకు నచ్చిన కోర్సులో అడ్మిషన్ పొందాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అడ్మిషన్లు, ప్లేస్మెంట్ల గురించి పూర్తి సమాచారం కోసం https://niituniversity.in/admissionsలో లాగిన్ కావాలని కోరారు. అసోసియట్ ప్రొఫెసర్ అండ్, డీన్ ఆఫ్ అకాడమీ డాక్టర్ గణపతి రావు, సౌత్ రీజినల్ డైరెక్టర్ లతిక నాయర్ పాల్గొన్నారు.

# దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

## మాచవరంలో అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** శ్రీరామ నవమి సందర్భంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని మాచవరంలో శ్రీరామ నవమి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. సుమారు పది వేల మంది భక్తులు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత 15 సం.లుగా సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. దానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదని చెప్పారు. సీతారామ కళ్యాణంతో పాటుగా అన్నదానాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆ శ్రీరాములు చల్లని చూపు ప్రజలందరిపైనా ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణకుమార్, కంచర్ల రాము, వల్లభనేని సతీష్, సుగసాని కృష్ణప్రసాద్, కొనకళ్ళ ప్రసాద్, సుధాకర్, అనుమోలు పూర్ణచంద్రరావు, వెల్లంకి సుధాకర్, మండవ గణేష్, శివన్నారాయణ, చలసాని అనిల్‌తో పాటుగా కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999